నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
బుధవారం నవంబర్ 20, 2024 www.navatelangana.com

మొక్కజొన్నకు కత్తెర పురుగు తెగుళ్లు

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని శేఖాపూర్, పెద్ద శక్కర్గా గ్రామంలో సాగవుతున్న మొక్క జొన్న, శనగ ,కంది పంటను మద్నూర్ మండల వ్యవసాయ అధికారి రాజు పరిశీలించి కత్తెర పురుగు తెగుళ్లు సోకినట్టు గుర్తించారు. నివారణకు రైతులకు తగు సలహాలు సూచనలు ఇచ్చునట్టు తెలిపారు. సూచనలు సలహాలు పాటిస్తే తెగుళ్ళను నివారించు కోవచ్చని చెప్పారు. ఆయన వెంట ఏఈఓ విశాల్ గౌడ్ వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.


మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

మేయర్‌భర్తపై దాడిని ఖండించిన సీపీఐ(ఎం)

- దాడులను ప్రోత్సహించడం సరికాదని వెల్లడి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగర మేయర్ దండు నీతు కిరణ్ భర్త దండు శేఖర్ పై సోమవారం నగరంలోన నాగారం ప్రాంతంలో దాడి చేసి హత్యా ప్రయత్నం చేయటాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు తెలిపారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. దాడులు చేయటం ద్వారా గాని, హత్యలు చేయటం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, చర్చల ద్వారా కానీ చట్టసభల ద్వారా కానీ సమస్యలను పరిష్కరించుకోవటానికి ఆకాశం ఉంటుందని తెలిపారు.


మాట్లాడుతున్న రమేశ్‌బాబు

వివరాలు మెయిన్‌లో..

శాంతిభద్రతలు క్షీణించాయి

- బీఆర్ఎస్ నాయకులపై దాడులు చేస్తే ఊరుకోబోం
- మేయర్ భర్త శేఖర్‌ను పరామర్శించిన వేముల, బిగాల

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్రంలో, జిల్లాలో శాంతిభద్రతలు క్షీణించాయని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్త అన్నారు. నిజామాబాద్ ప్రథమ పౌరురాలైన మేయర్ భర్తపై దాడి జరిగిందంటే జిల్లా కేంద్రంలో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో ప్రజలు గమనించాలన్నారు. తమ ప్రభుత్వంలో అభివృద్ధితో పాటు శాంతి భద్రతల రక్షణకు ఎంతో కృషి చేశామన్నారు. కానీ ప్రస్తుతం పరిస్థితుల అలా లేవన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం సాయంత్రం జరిగిన దాడిలో గాయపడిన నిజామాబాద్ నగర మేయర్ భర్త శేఖర్‌ను మంగళవారం ప్రయివేటు ఆస్పత్రిలో పరామర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. పరామర్శించిన అనంతరం మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ.. మేయర్ భర్త దండు శేఖర్‌పై హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తే ఉరుకోబోమని స్పష్టం చేశారు. రాజకీయాలు చేయడానికి అనేక అంశాలు ఉన్నాయని, అంతేకాని భౌతిక దాడులు సరికాదన్నారు. దాడి వెనుక ఎవరి హస్తం ఉన్నా వారందరిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మేయర్ కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు.

అర్బన్‌మాజీ ఎమ్మెల్యే పరామర్శిచేందుకు వెళ్లగా.. నగర మేయర్ నీతూ కిరణ్ కంటతడి పెట్టారు. దీంతో ఆయన ఆమెను ఓదార్చారు.


చికిత్స పొందుతున్న శేఖర్‌తో మాట్లాడుతున్న వేముల

మేయర్ భర్త పై దాడి చేసిన వ్యక్తి అరెస్టు

నిజామాబాద్ నగర మేయర్ భర్త దండు శేఖర్‌పై దాడి చేసిన వ్యక్తిని నిజామాబాద్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు మంగళవారం కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. నగరంలోని ఐదవ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం ప్రాంతంలో మేయర్ భర్త దండు శేఖర్ పై స్థానిక ఆటో డ్రైవర్ షేక్ రసూల్ దాడి చేసి గాయపరిచిన ఘటన విధితమే. దాడి దృశ్యాలను షేక్ రసూల్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ద్వారా హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు దాడికి యత్నించిన వ్యక్తిని అరెస్టు చేసేందుకు నాలుగు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. గాలింపు చర్యల్లో భాగంగా మంగళవారం ఆటో డ్రైవర్ రసూల్ ను అరెస్టు చేసి విచారించిన పోలీసులు అనంతరం కోర్టు లో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. దాడికి ఉపయోగించిన సుత్తితో పాటు ఆటోను, సెల్‌ఫోన్‌ను అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ కస్టడీ తీసుకొని మరిన్ని కోణాలలో కేసును లోతుగా దర్యాప్తు చేస్తామని నిజామాబాద్ ఏసిపి రాజా వెంకట్ తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని అరెస్టు చేసిన నాగారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంగాధర్, నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, మాక్లూర్ ఎస్సై రాజశేఖర్, సిబ్బందిని ఏసీపీ అభినందించారు.


మేయర్‌ను ఓదారుస్తున్న బిగాల


శేఖర్‌తో మాట్లాడుతున్న ధన్‌పాల్





పోటెత్తుతున్న పత్తి పడిపోతున్న ధర

- వ్యాపారుల సిండికేట్.. వంత పాడుతున్న సీసీఐ..?
- మార్కెట్‌కు పత్తి రాక పెరగడంతో ధరను అమాంతం తగ్గిస్తున్న వ్యాపారులు
- తేమ శాతం కొర్రీలతో వ్యాపారులకు సహకరిస్తున్న సీసీఐ

నవతెలంగాణ-మద్నూర్

కొనుగోలు కేంద్రానికి పత్తి పోటెత్తుతుండటంతో.. పత్తిమిల్లుల వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరను అమాంతంగా తగ్గించేస్తున్నారు. సీసీఐ సైతం వ్యాపారులకు వంత పాడుతున్నట్టు రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో వారు ఆడిందే ఆటగా.. పాడిందే పాటగా సాగుతు రైతులను నిలువునా దోచుకుంటున్నారు. తేమ శాతం పేరుతో కొర్రీలు పెట్టి రైతుల నుంచ సీసీఐ పత్తి కొనుగోలు నిరాకరిస్తూ వ్యాపారులకు సహకరిస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతు న్నాయి. దీంతో క్వింటాకు రూ.7521 ధర దక్కాల్సి ఉండగా.. ప్రస్తుతం రూ.6800 పలుకుతుండటం గమనార్హం. దీంతో క్వింటాకు ఏకంగా రూ.700 మేర ధర రైతులు నష్టపోతున్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రం ~~మహారాష్ట్ర~~ రాష్ట్రాలకు సరిహద్దు. ఇక్కడ పత్తి కొనుగోళ్లకు డిమాండ్. ఇటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రైతులతో పాటు అటు మహారాష్ట్ర, కర్నాటక నుంచి పత్తి విక్రయాలకు ఇక్కడికే తరలిస్తుంటారు. నవంబర్ 6వ తేదీనా సీసీఐ (కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి మద్దతు ధర రూ.7521 గా నిర్ణయిం చారు. ఇప్పటి వరకు సీసీఐ ఆధ్వర్యంలో కేవలం 3000 క్వింటా ళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేయడం గమనార్హం.

తేమ శాతం కొర్రీలు

పత్తి కొనుగోలులో తేమ శాతం పేరుతో సీసీఐ కొర్రీలు పెట్టడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. రైతుల వద్ద తేమ శాతం కొలిచే పరికరాలు లేక.. తేమ శాతం ఎంత ఉందో తెలియక నేరుగా మార్కెట్‌కు తరలిస్తున్నారు. కానీ తీరా ఇక్కడకు వచ్చిన తర్వాత తేమ 12 శాతం ఉంటేనే కొంటామని చెబుతుండటంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. 12 శాతంతో పాటు 14, 18 శాతం వచ్చినా రూ.100, రూ.200 ధర తగ్గించి సీసీఐ కొనుగోలు చేసే అవకాశం ఉన్నా.. ఇక్కడ కొనుగోలు చేయకపోవడం గమనార్హం. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కేవలం మద్నూర్‌లోనే కొనుగోలు కేంద్రం ఉండటంతో దూర ప్రయాణాల నుంచి లారీలను కిరాయి మాట్లాడుకొని కేంద్రానికి తరలిస్తున్నారు. తీరా అక్కడికి వచ్చిన తర్వాత కొర్రీలు పెట్టడంతో తేమ శాతం వచ్చే వరకు ఎదురుచూసే పరిస్థితి లేకుండా పోతోంది. వాహనాల కిరాయిలు రెండింతలు పెరుగుతున్నాయి. వేరే గత్యంతరం లేక పత్తిమిల్లుల వ్యాపారులకు విక్రయించాల్సిన పరిస్థితి నెలకొంది.

పత్తిని ఆరబెట్టి తీసుకురావాలి
సీసీఐ అధికారి ఓబుల్ రెడ్డి

సిసిఐ మద్దతు ధర క్వింటాలుకు రూ.7521 ఉంది. ఈ ధర లభించాలంటే పత్తి తేమ శాతం 12 లోపు ఉండాలని నిబంధన ఉంది. ఇప్పటివరకు సిసిఐ ఆధ్వర్యంలో 3000 క్వింటాళ్ల వరకు పత్తి కొనుగోలు చేశాతం. మద్దతు ధర పొందడానికి పత్తిని ఆరబెట్టి తీసుకువస్తే 12 శాతం లోపు తేమ వస్తే పూర్తిగా మద్దతు ధర పొందవచ్చు. రైతులు తమ పత్తికి తేమ శాతం అనుకూలంగా రావడానికి ఆరబెట్టి తీసుకురావాలి.

పత్తి వస్తుండటంతో.. ధర తగ్గిస్తున్న వైనం

నవంబర్ తొలివారంలో సీసీఐ కొనుగోలు ప్రారంభించినప్పటి నుంచి మార్కెట్‌కు పత్తి రావడం ప్రారంభమైంది. తొలుత పత్తి మిల్లుల వ్యాపారులు నేరుగా 7200 ధరతో సైతం కొనుగోలు చేశారు. తదనంతరం 7000 ధర ఇచ్చారు. ప్రస్తుతం పత్తి పెద్దఎత్తున వస్తుండటంతో ధరను అమాంతంగా తగ్గిస్తున్నారు. సీసీఐ అధికారులు తేమ శాతం పేరుతో కొర్రీలు పెట్టి వ్యాపారులకు సహకరిస్తున్నట్టు పలువురు రైతులు వాపోతున్నారు. మంగళవారం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించగా.. సీసీఐ కొర్రీలతో వ్యాపారులు కేవలం రూ.6800 ధరతో మాత్రమే కొనుగోలు చేస్తు రైతులను నిలువునా ముంచుతున్నారు. ఇప్పటికే దిగుబడి తగ్గిందని ఒక వైపు వారు వాపోతుండగా.. ఇక్కడ కొనుగోలులో అదును చూసి ధర తగ్గించడంతో క్వింటాకు సుమారు రూ.700 మేర నష్టపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కొనుగోలును పరిశీలించి స్థానిక అధికారులు, వ్యాపారులు కలిసి తమను ఎలా మోసం చేస్తున్నారో గమనించి చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ప్రజాపాలన ప్రజావిజయోత్సవంలో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా మంగళవారం స్థానిక కళాభారతి లో రాష్ట్ర స్థాయి కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తోందన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాల కార్యక్రమాలపై కళాకారులు ప్రదర్శనలు ప్రదర్శిస్తున్నారని, ప్రభుత్వం ఇప్పటివరకు ప్రవేశ పెట్టిన పథకాల పై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నాదని తెలిపారు. మహిళాశక్తి కార్యక్రమం క్రింద మైక్రో ఫైనాన్స్, పాడి పరిశ్రమ, క్యాంటీన్ లో నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో 423 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతుల సంక్షేమం కోసం పండించిన వరి ధాన్యం ను కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్నదని , సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500/- బోనస్ ఇవ్వడం జరుగుచిన్నదని తెలిపారు.


మాట్లాడుతున్న కలెక్టర్


కంటివైద్య నిపుణులతో మాట్లాడుతున్న జిల్లా జడ్జి

నేత్రాల పరిరక్షణ ప్రధానం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

నవతెలంగాణ-కంఠేశ్వర్

శరీరంలో నేత్రాలు ప్రధానమని, వారి పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల సూచించారు. శరీరం నయనం ప్రధానమనే నానుడి నిత్యజీవితంలో ఆచరరోగ్యం చేసుకోవాలని చెప్పారు. మంగళవారం నిజామాబాద్ బార్ అసోసియేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన కంటి వైద్యశిబిరాన్ని జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ సమావేశపు హల్ లో ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. మానవ శరీరంలో కళ్ళు ప్రధాన అవయవాలని ,కంటి చూపుతో విశ్వాన్ని దర్శించవచ్చని ఆమె తెలిపారు. మనిషి మరణాంతరం నేత్రాలను మరో మనిషికి దానం చేసే గొప్ప అవయంగా వైద్యపరిభాషలో పేర్కొంటున్న విషయాన్ని గుర్తు చేశారు. నేత్రధానం వలన మరికొందరు ప్రపంచాన్ని చూడగలుగుతున్నారని ఆమె అన్నారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ సామాజిక దృక్పథంతో వైద్యారోగ్య శిబిరం నిర్వహించడాన్ని జిల్లాజడ్జి ప్రశంసించారు. బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ.. కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పని ఒత్తిడికి లోనవుతారని దాని వలన కళ్లపైన ప్రభావం పడుతుందని అన్నారు. కంప్యూటర్లు,సెల్ ఫోన్స్, ల్యాప్ ట్యాప్,ట్యాబ్ ల వినియోగం వలన నేత్రాలు రకరకాల అనారోగ్య సమస్యలపాలు అవుతున్నాయని ,దీనిని అధిగమించడానికి కంటి వైద్యపరీక్షలు చేసుకోవాలని అన్నారు. డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి డాక్టర్ శరత్ జోషి ఆస్పత్రి అప్తమలిస్ట్ విభవ్ చరణ్ గౌడ్ గణేష్ సంజయ్ లు న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి, కక్షిదారులకు కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు రాజు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్ రెడ్డి,ఇంచార్జీ గవర్నమెంట్ ప్లీడర్ వెంకట రమణ గౌడ్ ,న్యాయవాదులు ఎం. లక్ష్మణ్, కవిత రెడ్డి, అంజలి, రజిత, అరెటి నారాయణ రాణదేశ్ మానిక్ రాజు,విగ్నేష్,చింతకుంట సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లించాలి

- రైతులకు ఇక్కట్లు కలగనీయకుండా కొనుగోలు చేపట్టాలి
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-మాక్లూర్/దోమకొండ

కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ జరిగిన వెంటనే ఆన్‌లైన్‌లో ఓపీఎంఎస్ వివరాలను నమోదు చేసేలా పక్కాగా పర్యవేక్షణ చేయాలన్నారు. మాక్లూర్ మండలం ఒడ్డాట్ పల్లిలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం ఎంత, రైస్ మిల్లులకు ఎంత పరిమాణంలో ధాన్యం రవాణా చేశారు, బిల్లుల చెల్లింపులు ఏ మేరకు జరిగాయి తదితర వివరాలను నిర్వాహకులకు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలించిన అనంతరం రైస్ మిల్లుల వద్ద ఎక్కడైనా తరుగు, కడ్తా పేరిట కోతలు అమలు చేస్తున్నారా అని రైతులను ఆరా తీశారు. ఇప్పటివరకు అలాంటిదేమీ లేదని, కొనుగోలు కేంద్రాల్లోనూ అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని రైతులు తెలిపారు. ఏఈఓ ధ్రువీకరణ పత్రాన్ని జతపరుస్తూ, ఆన్‌లైన్‌లో సన్న ధాన్యం వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలని, సరిపడా గన్నీ బ్యాగులను అందుబాటులో ఉంచుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే సింహభాగం ధాన్యం సేకరణ జరిగినందున, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ వెంట డీసీఓ శ్రీనివాస్, తహసీల్దార్ శేఖర్, సొసైటీ కార్యదర్శి గంగారాం తదితరులు ఉన్నారు.




మాక్లూర్ మండలం ఒడ్డాట్‌పల్లిలో ధాన్యం పరిశీలిస్తున్న కలెక్టర్.. దోమకొండ మండలం అంచనూర్‌లో

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి : కలెక్టర్

దోమకొండ : ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిస్ సాంగ్వాన్ అన్నారు. దోమకొండ మండలంలోని అంచనూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, కుల గణన సర్వేను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, మ్యాచర్ వచ్చిన ధాన్యం త్వరగా కొనుగోలు చేయాలనీ సూచించారు. సామాజిక ఆర్థిక, రాజకీయ ఉపాధి కుల గణనలో సర్వే త్వరగా పూర్తి చేసి, ఆన్ లైన్ లో డేటా ఎంట్రా త్వరగా పూర్తి చేయాలన్నరు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ సంజయ్ రావు, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మోటార్లకు కెపాసిటర్ బిగించుకోవాలి

- విద్యుత్‌శాఖ డీఈ విజయసారథి

నవతెలంగాణ-లింగంపేట్

సన్న చిన్న కారు రైతులు తమ వ్యవసాయ బోరుబావుల వద్ద మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని ట్రాన్స్కో డీఈ విజయ సారథి రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని బాణాపూర్ గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లూజు లైన్ ఉన్నచోట విద్యుత్ స్తంభాలు వంగిన చోట వెంటనే విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం అందించాలని వెంటనే సరి చేస్తారని తెలిపారు. రైతులు నేరుగా పంట పొలాల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు ఫ్యూజులు వేయకూడదన్నారు. విద్యుత్ సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత లైన్మెన్‌లకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఏడిఏ మల్లేశం, హరీష్ రావు, సాయినాథ్, లైన్‌మెన్‌లు, తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న అధికారులు


ప్రమాణస్వీకారం చేస్తున్న పిట్లం మార్కెట్ కమిటీ.. హాజరైన ఎమ్మెల్యే

రైతే రాజు, ప్రజలే పాలకులుగా ప్రజాపాలన చేపడుతున్నాం

- ఎమ్మెల్యే తోటలక్ష్మికాంత్‌రావు
- అట్టహాసంగా పిట్లం మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం

నవతెలంగాణ-పిట్లం

రైతుల శ్రేయస్సే పరమావధిగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్‌రావు అన్నారు. రైతే రాజుగా, ప్రజలే పాలకులుగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పిట్లం మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. పిట్లం - నిజాంసాగర్ - మహమ్మద్ నగర్ మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ గా చికోటి మనోజ్ కుమార్ , వైస్ చైర్మన్‌గా మారెడ్డి కృష్ణారెడ్డి , పాలకవర్గ సభ్యుల తో జిల్లా మార్కెటింగ్ అధికారిని పి. రమ్య ప్రమాణ స్వీకారోత్సవం చేయించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మార్కెట్ కమిటీలో కేవలం 35 వేల మెట్రిక్ టన్నుల గోదాములు కలిగి ఉన్నందున రైతుల ధాన్యం పట్టడం లేదని, లక్ష మెట్రిక్ టన్నుల గోదాం అవసరముందున వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు విన్నవించడంతో ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రుణ మాఫీ చేపట్టిందని, ఈ నెలాఖరులో ప్రతి ఒక్క రైతుకు మాఫీ చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కొనియాడారు. సన్న రకం వరికి రూ. 500 బోనస్ ఈ ఏడాది ఖరీఫ్ నుండే అందిస్తూ బ్యాంకుల్లో నేరుగా రైతు ఖాతాల్లో జమ చేస్తున్నట్టు తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలుపరుస్తున్నారని ఆయన అన్నారు. అంతకుముందు మండలంలోని చిన్నకొడప్ గల్ గ్రామంలో 50 లక్షల వ్యయముతో నిర్మించిన సింగల్ విండో భవనమును ఉమ్మడి జిల్లా డి సి సి బి చైర్మన్ రమేష్ రెడ్డి, స్థానిక చైర్మన్ నాగిరెడ్డి తో కలిసి సింగిల్ విండో భవనమును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల పార్టీ అధ్యక్షులు జాంబిగే హన్మాండ్లు, మల్లికార్జున్, డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు రాంరెడ్డి , మోహన్ రెడ్డి , కుమ్మరి రాములు , విండో చైర్మన్ శపథంరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
నిజామాబాద్
బుధవారం | నవంబర్ 20, 2024 | www.navatelangana.com

పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు



నవతెలంగాణ-రెంజల్

జిల్లా పశుగణనాభివద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు నిర్వహించినట్లు పశు వైద్యాధికారి తెలిపారు. మంగళవారం మండలంలోని బోర్గం గ్రామంలో ఏర్పాటు చేసిన గర్భకోశ వ్యాధి చికిత్సలను అందించినట్టు తెలిపారు. ఎదకు రాని 20 పశువులకు గర్భకోష వ్యాధి నివారణ చికిత్సలను అందించారని, 35 దూడలకు ఉచిత నట్టల నివారణ మందులు, సాధారణ చికిత్సలు 25 పశువులకు అందించినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ సాయికష్ణ, జూనియర్ పశువైద్యాధికారి గంగరాజు, గోపాల మిత్రులు భాస్కర్‌గౌడ్, యశ్వంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి


చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

వేల్పూర్ మండలంలోని పోచంపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను మంగళవారం అందజేశారు. బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్‌రెడ్డి సహకారంతో గ్రామానికి చెందిన దుధాటి అమ్మాయికి రూ.54వేలు, ఆరే భోజభాయికి రూ.18వేల ఆర్థిక సహాయం చెక్కులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు గోజుర్ రాజేందర్, సీనియర్ నాయకులు రాజేశ్వర్ లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్‌రెడ్డికి లబ్ధిదారుల కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తల్లితోపాటు ఇద్దరు పిల్లలు అదృశ్యం

- కేసు నమోదు


అదృశ్యమైన తల్లి సవిత, పిల్లలు పూజ, అదిత్య

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని దుబ్బతండా గ్రామానికి చెందిన గూగులోత్ సవిత, ఆమె కూతురు, కుమారుడు ఆదివారం ఉదయం నుంచి కనిపించడం లేదని సవిత మామ లకావత్ మోతీరాం ఎడపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు ఎస్సై వంశీకష్ణారెడ్డి తెలిపారు. తన కోడలు సవితకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇందులో కూతురు పూజ వయసు (7), చిన్న కొడుకు ఆదిత్య(5) పిల్లలను తల్లి సవిత తీసుకొని ఆదివారం సాయంత్రం ఇంట్లోనే పడుకున్నది. సోమవారం ఉదయం చూసే సరికి ఇంట్లో లేరు. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో సవిత మామ మోతీరం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మైనర్లకు వాహనాలు ఇచ్చి ఇబ్బందులకు గురికావొద్దు

- స్టేషన్ హౌస్ ఆఫీసర్ సత్యనారాయణగౌడ్

నవతెలంగాణ-ఆర్మూర్



మైనర్లకు వాహనాలు ఇచ్చి ఇబ్బందులకు గురికావొద్దని స్టేషన్ హౌస్ ఆఫీసర్ సత్యనారాయణగౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. వాహనాలు నడిపేవారు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం కాబట్టి నూతనంగా ఇండ్లు నిర్మించుకునేవారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గంజాయి, పేకాటాడితే సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. డీజేలు నిషేధించబడ్డాయని, ఎవరు ఎక్కడ పెట్టవద్దని సూచించారు.

పేద మధ్యతరగతి వర్గాల సమస్యలు పరిష్కరించండి

- డి. ఎస్. పి ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి


తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-బాల్కొండ

తెలంగాణ రాష్ట్రంలో పేద మధ్యతరగతి వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓబిసి ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.విశారధన్ మహారాజ్ ఆదేశాల మేరకు ధర్మ సమాజ్ పార్టీ బాల్కొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు మురళి, మండల నాయకులు రంజిత్, సాయిరాం, కార్తీక్, ప్రణయ్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి


వినతిపత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

నవతెలంగాణ-బోధన్

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ ఫీజులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బాలరాజ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో దాదాపు గత మూడున్నర సంవత్సరాల నుంచి ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయని, దాంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రయివేట్ కళాశాలల్లో ఫీజులు చెల్లించలేక, చదువును ముందుకు కొనసాగించలేక చాలామంది విద్యార్థులు నష్టపోతున్నారని అన్నారు. స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి ఉన్న ఇంటర్, డిగ్రీ కళాశాలలు కూడా మూతవేసే పరిస్థితులు ఉన్నాయన్నారు. కావున రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 7300 కోట్ల రూపాయల ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఈ ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోధన్ డివిజన్ నాయకులు సాయికుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనాన్ని అందించాలి

- గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగోరావు
- మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల సందర్శన

నవతెలంగాణ-రెంజల్


మాట్లాడుతున్న గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగోరావు

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగోరావు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను గిరిజన సంక్షేమ అధికారి నాగోరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీలు పెరగడంతో బాలికలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిబ్బందిని ఆదేశించారు. బాలికల విద్యా బోధనపై ఆరా తీశారు. పాఠశాల ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి బోధన విధానంలో మార్పులు తీసుకురావాలని ఆయన సూచించారు. పోషక ఆహారం విషయంలో ఉపాధ్యాయులు ప్రత్యేక దష్టిని సారించి నాణ్యమైన భోజనాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని అ న్నారు. పాఠ శాలలోని రికార్డులను పరిశీలించారు. స్టాకు వివరాలను తెలుసుకొని, వంటల ను ఆయన పరిశీలించారు. ఆయ న వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హర్షియా నాజం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దండు శేఖర్‌పై దాడిచేసిన

షేక్ రసూల్‌పై చర్యలు తీసుకోవాలి

- నిజామాబాద్ ఏసీపీకి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగర మేయర్ నీతూకిరణ్ భర్త దండు శేఖర్‌పై దాడి చేసిన షేక్ రసూల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డికి మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. శేఖర్‌పై హత్యాయత్నాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నగరంలో శాంతిభద్రతలను పరిరక్షించాలని కోరారు. నిజామాబాద్ అసిస్టెంట్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు సిర్ప రాజు, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు నీలగిరి రాజు, కరిపె రాజు, గాండ్ల లింగం, రంగు


వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముఖ్యమంత్రి సహాయనిధితో పేదల వైద్యానికి భరోసా

- కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సుంకెట రవి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి


చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముఖ్యమంత్రి సహాయనిధితో పేద వైద్యానికి ఎంతో భరోసా లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకెట రవి అన్నారు. మంగళవారం మండలంలోని ఉప్లూర్, కమ్మర్‌పల్లి, నాగాపూర్ గ్రామాల్లో పలువురు లబ్దిదారులకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేసిన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పలు అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న పలువురు లబ్దిదారులకు కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ కషితో ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఉప్లూర్‌లో వోల్లెపు ఎల్లయ్యకు రూ.60వేలు, బత్తిని ఎల్లాగౌడ్‌కు రూ.44వేలు, నాగాపూర్‌లో సట్ల భాజన్నకు రూ.60వేలు, బాసకొండ కష్ణ ఎల్లయ్యకు రూ.17వేలు, కమ్మర్‌పల్లిలో లోలం శ్రీనివాస్‌కు రూ.25వేలు, నూకల మల్లేష్‌కు 30వేలు, బాలీ లక్ష్మికి రూ.60వేలు, ఎండి రుబీనాకు రూ.60వేలు, నూతికట్టు గంగాధర్‌కు 30వేలు, సాహిన్ బేగంకు రూ.20వేల 5వందలు, దోన్‌పాల అంజలికి రూ.44వేల ఆర్థిక సహాయం చెక్కులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ ఆర్థిక సహాయం చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి నాయకులు అందజేశారు. ఆర్థిక సహాయం చెక్కుల మంజూరుకు కషి చేసిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులకు లబ్ధిదారులు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ముల రవీందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి తక్కురి దేవేందర్, నాయకులు నిమ్మ రాజేంద్రప్రసాద్, నూకల బుచ్చి మల్లయ్య, మాజీ సిడిసి చైర్మన్ కొమ్ముల రాజేశ్వర్, మాజీ సర్పంచ్ బద్దం రమేష్‌రెడ్డి, మారుపాక నరేష్, బద్దం రాజేశ్వర్, పూజారి శేఖర్, నల్ల గణేష్ గుప్తా, సాయికుమార్, దూలూరు కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా అరెస్టు చేసిన

గిరిజన రైతులను వెంటనే విడుదల చేయాలి

- బాల్కొండ నియోజకవర్గ బంజార సేవా సంఘం నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/భీంగల్ రూరల్


మాట్లాడుతున్న బంజార సేవా సంఘం నాయకులు

లగచర్లలో అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేసిన గిరిజన రైతులను వెంటనే విడుదల చేయాలని బాల్కొండ నియోజకవర్గ బంజార సేవ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్ధరాత్రి అక్రమ అరెస్టులను, గిరిజన మహిళలపై చేసిన అఘాయిత్యాలను బంజారా సేవా సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం బాల్కొండ నియోజకవర్గ బంజారా సేవా సంఘం భీమ్‌గల్ మండల అధ్యక్షులు బాదవత్ శర్మ నాయక్, కమ్మర్‌పల్లి మండల అధ్యక్షులు మాలవత్ ప్రకాష్ నాయక్, రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రాంగి మండల అధ్యక్షులు దేగావత్ తిరుపతి నాయక్, రామవత్ తుక్యాజీ నాయక్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో గిరిజన మహిళలు ఏ విధంగా ఆవేదన చెందుతున్నారో వాళ్ల మాటల్లోనే అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి గిరిజనుల ఓట్లే కీలకమయ్యాయన్నారు. దశాబ్దాల పాటు ఇదే భూమిపై ఆధారపడి బతుకుతున్న గిరిజనుల భూములు లాక్కోవడం ఏమిటని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సర్కార్ చేసిన అఘాయిత్యాలను మానవహక్కుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్, మహిళా కమిషన్‌ను కూడ తప్పు బట్టాయన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన గిరిజన రైతులను బేషరతుగా విడుదల చేయాలని, లేనియెడల రాష్ట్రమంతా అన్ని గిరిజన సంఘాలు ఏకమై ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బంజారా సేవా సంఘం నాయకులు భూక్య బాబులాల్ నాయక్, వెంకటేష్ నాయక్, సంతోష్ నాయక్, ఎంజీ నాయక్, ప్రకాష్ నాయక్, జైరామ్, శ్రీనివాస్ నాయక్, జబ్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కారం

నవతెలంగాణ-మోపాల్

గత ప్రభుత్వంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని నియమించకపోవడంతో దాదాపు 7 సంవత్సరాలు ఆ పదవి ఖాళీగా ఉంది. కేవలం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు నెలల్లోనే మార్కెట్ కమిటీలను నియమించి రైతులకు అనుక్షణం అండగా ఉండే విధంగా చూసింది. మార్కెట్ కమిటీలకు పాలకవర్గం లేకపోవడంతో రైతులు ప్రతిక్షణం ఇబ్బంది పడేవారు. తాము పడుతున్న బాధలను ఎవరికి చెప్పాలో తెలియక అయోమయ పరిస్థితిలో ఉండేవారు. గతంలో ఒక్క వరి ధాన్యం బస్తాకు మార్కెట్ కమిటీకి వివిధ గ్రామాల నుంచి తీసుకురావడానికి రైతుల నుంచి ఒక బస్తాకు నాలుగు రూపాయల చొప్పున లారీ ట్రాన్స్‌ఫోర్ట్ వసూలు చేసేవారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన ముప్ప గంగారెడ్డి ఈ విషయం తెలుసుకుని వెంటనే ట్రాన్స్‌ఫోర్ట్ అధికారులతో చర్చించి రైతుల దగ్గర ఒక్క రూపాయి కూడా తీసుకోవద్దని అధికారులకు సూచించారు. రైతుల నుంచి డబ్బులు తీసుకుంటే ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లి వారిపైన క్రమశిక్షణ చర్యలు తీసుకునే విధంగా చూస్తానని ఆయన తెలిపారు. ఎల్లప్పుడూ రైతుల సంక్షేమం గురించి ఆలోచించే చైర్మన్ తమకు దొరకడం తమ అదృష్టమని వారు తెలిపారు.

మారుతి షిఫ్ట్ డిజైర్ కారును ప్రారంభించిన ఏఎంసి చైర్మన్

నవతెలంగాణ-వర్ని


రిబ్బన్‌కట్ చేస్తున్న ఏఎంసి చైర్మన్

మండలంలోని మారుతి సుజుకి వరుణ్ మోటార్ కారు షో రూమ్‌లో నూతనంగా లాంచ్ అయిన మారుతి డిజైనర్ కారును వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కులకర్ణి సురేష్ బాబా చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్‌పురం మాజీ సర్పంచ్ నేమాని వీర్రాజ్, వరుణ్ మోటార్ షోరూమ్ బ్రాంచ్ మేనేజర్ సంతోష్, రాహుల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షునిగా కోడాలి కిషోర్ కుమార్ నియామకం హర్షనీయం

నవతెలంగాణ-ఎడపల్లి


కిషోర్‌ను సన్మానించిన పలువురు

నిజామాబాద్ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులుగా ఇందూర్ విద్యాసంస్థల అధినేత పాఠశాలల కరస్పాండెంట్ నియామకం కావడం హర్షనీయమని తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ (టిఎస్‌పి) జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక బోధన్ పట్టణం నుంచి ఇందూర్ పాఠశాలల అధినేత, కరస్పాండెంట్ కొడాలి కిషోర్ కుమార్ ఎన్నిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోడాలి కిషోర్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి బోకేను అందజేశారు. సాధారణంగానే ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ, సమాజంలో ప్రతి విషయాలపై సానుకూలంగా స్పందిస్తూ, వీలైనంత మేరకు తన వ్యక్తిగతంగా అలాగే సేవ కార్యక్రమాల యూనియన్‌ల ద్వారా సమస్యాత్మకమైన విషయాలను పరిష్కరిస్తూ, వేలమంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందిస్తున్నారని ఆయన కొనియాడారు. మున్ముందు విద్యాసంస్థలలో మరెన్నో ఉన్నత పదవులను చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీఎస్పీ జిల్లా నాయకులు అనిల్, శివ తదితరులు పాల్గొన్నారు.

రైతు వేదికలో రైతు నేస్తం

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఉదయం 10గంటలకు రైతు నేస్తం (వీడియో కాన్ఫరెన్స్)ను నిర్వహించారు. 'వరి కొయ్యలు కాల్చడం-నష్టాలు' అనే అంశంపై రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించినట్టు వ్యవసాయాధికారులు తెలిపారు.

68వ స్కూల్ గేమ్స్ జాతీయ బేస్‌బాల్ పోటీలకు తొర్లికొండ విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఈ నెల 16 నుంచి 18 వరకు ఎన్టీఆర్ స్టేడియం నిర్మల్‌లో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ రాష్ట్ర బేస్‌బాల్ అండర్-17 పోటీలలో మండలంలోని తొర్లికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్టు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ తెలిపారు. బాలుర విభాగంలో సంకపల్లి శశికుమార్, బాలికల విభాగంలో ర్యపాన్ గంగోత్రి జిల్లా జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి జాతీయ పోటీలకు ఎంపికైనట్టు వివరించారు. డిసెంబర్ 2 నుండి 6 వరకు ఢిల్లీలో జరిగే స్కూల్ గేమ్స్ అండర్-17 బేస్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ బేస్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఎం.శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులు రాష్ట్ర జాతీయ పోటీలలో రాణించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ క్రీడా కార్యకలాపాల్లో పాల్గొనడం ఒక వ్యక్తికి అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు. ఇది శారీరక బలంతో పాటు మానసిక అభివద్ధిని పెంపొందిస్తుందని వివరించారు. అందుకే ప్రతి విద్యార్థి ప్రతిరోజు తప్పనిసరి క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాయిలు, రామకష్ణ, గంగాధర్, డాక్టర్ నరసింహారావు, సునీత, కష్ణ, మాలతి, గౌతమి, పల్లె గంగాధర్, ఓఎస్ శేఖర్ పాల్గొన్నారు.

అర్హులైన పేద ప్రజలకు ఉచిత వైద్యం, విద్యనందించాలి

- ధర్మ సమాజ్ ఆధ్వర్యంలో వినతి


వినతిపత్రం అందజేస్తున్న ధర్మసమాజ్ నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

అర్హులైన పేద ప్రజలకు ఉచిత వైద్యం, విద్యను అందించాలని ధర్మ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రేమ్ కుమార్ అన్నారు. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్ మహారాజ్ అదేశాల మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ గజానంద్, ఆలూర్ తహసీల్దార్ రమేష్‌కు మంగళవారం వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ.. పేద ప్రజల శ్రమతో వారు కట్టే పన్నులతో ఈ ప్రభుత్వాలు నడుస్తున్నాయని, కాబట్టి ఆ ప్రజలకు నాణ్యమైన ఉచిత విద్య, అత్యాధునికమైన వసతులతో మంచి వైద్యం, పనికి తగిన వేతనంతో ఉపాధి, నివసించడానికి నాలుగు గదుల ఇల్లు, చేసుకోవడానికి అర్హులైన వారికి సాగునీటితో కూడిన ఎకరం భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వేలాది మందితో రోడ్డుపైకి వచ్చి నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రేమ్‌కుమార్, మండల నాయకులు దినకర్, కాన్షీరాం, నితీన్, నవదీప్, జైచంద్ర తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు విద్యార్థి జీవితానికి ఉత్తేజం

నవతెలంగాణ-కామారెడ్డి

క్రీడలు విద్యార్థి జీవితానికి ఉత్తేజన్ని ఇస్తాయని ఆర్ఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్‌రెడ్డి తెలిపారు. జిల్లా పాల్వంచ మండలం ఆర్ఆర్ స్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 బాలికల వాలీబాల్ పోటీలలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మొదటి విజేతగా బాలికల జట్టు గెలుపొందారు. పోటీల్లో పాల్గొన్న ఆర్ఆర్ స్కూల్ విద్యార్థి పృథ్విజను పాఠశాల అధ్యాపక బృందం, తల్లిదండ్రులు మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఏదో ఒక క్రీడలో ప్రావీణ్యం సాధించాలన్నారు. ప్రతి ఒక్కరూ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తారని, కానీ విజయం ఒక్కరినే వరిస్తుందని, ఓటమితో జీవితం ముగిసినట్లు కాదని, రేపటి విజయానికి తొలిమెట్టుగా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సూచించారు. విద్యార్థిని పృథ్విజను స్కూల్‌లో గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ ఇచ్చి ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో పీటీలు రామ్ రెడ్డి, సునీల్ రెడ్డి, సంతోష్, ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.

ధాన్యాన్ని కేంద్రాల్లో విక్రయించాలి

- సింగిల్ విండో చైర్మన్ నల్లవెల్లి కపిల్‌రెడ్డి


కేంద్రాన్ని పరిశీలిస్తున్న సింగిల్ విండో చైర్మన్

నవతెలంగాణ-తాడ్వాయి

రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సింగిల్ విండో చైర్మన్ నల్లవెల్లి కపిల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కృష్ణాజివాడి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి ధాన్యాన్ని విక్రయించడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని దళారులకు విక్రయించి నష్టపోవద్దన్నారు. కేంద్రంలో నాణ్యతతో కూడిన గన్ని బ్యాగులు లేవని రైతులు తెలిపారు. స్పందించిన చైర్మన్ సంబంధిత అధికారులకు విషయం తెలపడంతో త్వరలోనే నాణ్యతతో కూడిన గన్ని బ్యాగులు అందజేస్తామని తెలిపారన్నారు. కార్యక్రమంలో సిబ్బంది బాలకిషన్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి సర్వే త్వరగా పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-మద్నూర్/జుక్కల్/దోమకొండ

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో జరుగుతున్న సర్వే యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే సమాచారాన్ని వెంట వెంటనే కంప్యూటర్‌లో నమోదు చేయించాలని ఆదేశించారు. ఆన్‌లైన్ చేసే ఆపరేటర్లకు ఇప్పటికే శిక్షణ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో పూర్తి అయిందని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో తహసీల్దార్ ఎండి ముజీబ్, ఎంపీడీవో రాణి, ఎంపీవో నర్సయ్య. తదితరులు పాల్గొన్నారు.

90శాతం సమగ్ర సర్వే పూర్తి..

ఉమ్మడి మండల పరిధిలోని మద్నూర్, డోంగ్లి మండలాల్లో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే 90శాతం పూర్తయినట్టు, ఈ నెల 20 నుంచి సమగ్ర కుటుంబ సర్వే డేటా కంప్యూటర్‌లో ఎంట్రీ కార్యక్రమం చేపడుతున్నట్టు ఉమ్మడి మండల ఎంపీడీవో రాణి నవతెలంగాణతో మాట్లాడుతూ తెలిపారు. మద్నూర్ కుటుంబాల సంఖ్య 12,704, డోంగ్లిలో 5879 తెలిపారు. మిగిలిన కుటుంబాల సర్వేలను త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

సమగ్ర సర్వే నేటికీ 80 శాతం పూర్తి..

జుక్కల్ : మండలంలోని 30 గ్రామ పంచాయతీ పరిధిలో గల కులగణన సర్వే పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని ఎంపిడిఓ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం నాటికి మండలంలో 80 శాతం సర్వే పనులు పూర్తి అయిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని గ్రామాలలో సర్వే పనులను వేగవంతం చేసి ప్రభుత్వ నిర్దేశించిన సమయంలో గా పూర్తి చేయాలని అధికారులకు ఎంపీడీవో ఆదేశించారు. ఎంపీడీవోతో పాటు స్థానిక పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ : సామాజిక ఆర్థిక రాజకీయ ఉపాధి, కుల గణన సర్వేలో భాగంగా చేపట్టిన దరఖాస్తుల ఆన్ లైన్ ప్రక్రియను నిర్ణీత సమయంలోపు పూర్తి చేయాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అధికారులకు సూచించారు. దోమకొండ మంగళవారం మండల పరిషత్ కార్యాలయం లో డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్‌లైన్‌లో పొందు పరచాలని సూచించారు. ప్రతి డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు గ్రామ పంచాయతీల ఎన్యూమరేటర్ బ్లాకుల వారీగా దరఖాస్తులు ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు యాదగిరి, అంజయ్య, రమేశ్, సౌందర్య స్నేహ, శ్రీనివాస్, వసంత , పద్మ ఆపరేటర్లా వెంకటేష్, రాజశేఖర్ , ప్రశాంత్ డేటా ఎంట్రీ ఆపరేటర్లా పాల్గొనారు.


జుక్కల్: సమగ్ర ఇంటింటి సర్వేను నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లు

సర్వే డేటా ఎంట్రీపై అధికారులకు శిక్షణ

జుక్కల్ : మండలంలోని కుటుంబ సమగ్ర సర్వే చేస్తున్న అధికారులకు డేటా ఎంట్రీలో శిక్షణ తరగతులను మంగళ వారం జుక్కల్ ఎంపిడిఓ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులలో మండలంలోని 30 గ్రామ పంచాయతీల సెక్రటరీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. డాటా ఎంట్రీ ఎటువంటి తప్పులు జరగకుండా ఖచ్చితంగా సర్వే వివరాలు నమోదు చేయాలని సర్వే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ అధికారితో పాటు జుక్కల్ ఎంపీడీవో జిపి కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ టీషర్ట్, షూస్ అందజేత

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన గోపాల్‌పేట్ జెడ్‌పిహెచ్ఎస్ విద్యార్థులకు మంగళవారం స్పోర్ట్స్ టీ షర్ట్, షూస్‌ను అందజేసినట్టు వ్యాయామ ఉపాధ్యాయుడు సబ్బాత్ కృష్ణ తెలిపారు. గ్రామానికి చెందిన సంతోష్ కుమార్.. విద్యార్థులకు అందజేసినట్టు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి అభినందించారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ


ఎల్లారెడ్డి: బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఎల్లారెడ్డి/లింగంపేట్

ఎల్లారెడ్డి పురపా లక సంఘ పరిధిలోని 4వ వార్డు దేవునిపల్లికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకు లు నాగం రాజయ్య తల్లి ఇటీవల మర ణించిన విషయం తెలుసుకొని మంగ ళవారం ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యు లు సురేందర్ దేవునిపల్లిలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఎరుకల సాయిలు, సొసైటీ చైర్మన్ నర్సింలు, కళ్యాణి గ్రామ మాజీ సర్పంచ్ రఘువీర్ గౌడ్,నాయకులు సతీష్, సురేందర్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ : మండలంలోని కోర్పోల్ గ్రామంలో బ్యాగరి నారాయణ కోడలు మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. బెస్త రాములు తల్లి మృతిచెందగా, మొహమ్మద్ రసుల్ మృతి చెందడంతో వారి కుటుంబాన్ని, మునూరు రవి, షేర్‌పల్లి సత్యనారాయణ కుటుంబాలను పరామర్శించారు. బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త అల్లే కిష్టయ్య, బొంగరం అశోక్, ఎంకనోల్ల చిన్న సాయిలు తదితర కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షులు దివిటీ రమేష్, రాజశేఖర్ రెడ్డి, నర్సింలు, గన్ను నాయక్, మూదాం సాయిలు, పరువయ్య కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

20,575 బ్యాగుల సోయా కొనుగోలు

- సింగిల్ విండో కార్యదర్శి బాబురావు


మాట్లాడుతున్న సింగిల్ విండో కార్యదర్శి

నవతెలంగాణ-మద్నూర్

రాష్ట్ర ప్రభుత్వం సోయా పంట రైతులకు మద్దతు ధర కల్పించేందుకు నాఫెడ్ ద్వారా మద్నూర్ సింగిల్ విండో ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో సోయా పంట కొనుగోలు చేపట్టిన విషయం విధితమే. కాగా ఇప్పటివరకు 577 మంది రైతుల నుంచి 20,575 బ్యాగులు కొనుగోలు చేశామని సింగిల్ విండో కార్యదర్శి జే బాబురావు మంగళవారం నవతెలంగాణకు తెలిపారు. ప్రైవేటు కొనుగోలుకు మద్దతు ధర కొనుగోళ్లకు చాలా తేడా ఉన్నందున సోయా పంట రైతులు తమ పంటకు మద్దతు ధర లభించడానికి ఎండలు ఆరబెట్టి తీసుకువస్తే తేమశాతం అనుకూలంగా వస్తుందని రైతులు అమ్మటానికి తీసుకువచ్చే ముందు ఎండలో ఆరబెట్టి తీసుకురావాలని కార్యదర్శి రైతులను కోరారు. మద్దతు ధర క్వింటాలుకు 4892 రూపాయలు కల్పిస్తున్నట్టు తెలిపారు. ప్రైవేటులో సోయా పంటకు సుమారు 4200 రూపాయల ధర పలుకుతున్నట్టు సమాచారం. పంటను అరబెట్టి మద్దతు ధర సద్వినియోగం చేసుకోవాలని విండో కార్యదర్శి నవ తెలంగాణ ద్వారా రైతులకు సూచించారు.

విద్యార్థులకు ఆట వస్తువులు అందజేత

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలోని ఆజాద్ హింద్ యువజన సంఘం నుండి మంగళవారం ప్రభుత్వ బాలుర పాఠశాలకు 2 ఫుట్‌బాల్ కిట్లు, బాలికల పాఠశాలకు 1 వాలీబాల్ కిట్టు, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 1వాలీబాల్ కిట్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దండబోయిన సంజీవ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులతో పాటు ఆటల్లో ముందుండాలని, ఆటలతో శరీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, యువజన సంఘం సభ్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-తాడ్వాయి

ఎస్సీ, ఎస్టీ, బీసీల సమస్యలు పరిష్కరించాలని ధర్మ సమాజ పార్టీ గౌరవ అధ్యక్షులు బాబు సాయికుమార్ అన్నారు. మంగళవారం తహసీల్దార్ రహీముద్దీన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బలహీన వర్గాల పేదలకు కేజీ టు పీజీతో పాటు సాగునీటి, ఎకరం భూమి, ఇల్లు లేని కటిక పేదలకు 200 గజాల ఇల్లు నిర్మించి ఇవ్వాలని పేర్కొన్నారు. తమ సమస్యలు పరిష్కరించని ఎడల జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు రేకులపల్లి రాజశేఖర్, మహారాజ్ నితిన్, మహారాజ్ ప్రవీణ్, పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మంగళవారం అవగాహన నిర్వహించినట్టు డాక్టర్ ఆస్మా ఆఫ్రిన్ తెలిపారు. ప్రజలు శుభ్రంగా ఉండాలని సూజించారు ఎప్పుడు మాస్కో ధరించాలని ప్రజలకు సూచించారు వ్యక్తిగత శుభ్రత ముఖ్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ నాగరాజు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ హెల్పర్ల భర్తీ ఎన్నడో..

- 47 సెంటర్‌లకు గాను 18 పోస్టులు ఖాళీ

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని ఆయా గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో పలు చోట్ల హెల్పర్ల పోస్టులు ఖాళీగా ఉండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మండల పరిధిలో 47 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా గత రెండు సంవత్సరాల నుండి 18 హెల్పర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మరో నాలుగు టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో హెల్పర్‌లు చేయాల్సిన పనులన్నీ టీచర్‌లే చేయాల్సి వస్తుండటంతో ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. అటు అంగన్‌వాడీలో పిల్లలకు అన్ని సమకూర్చుకోవడంతో పాటు రికార్డులు ఎప్పటికప్పుడు నమోదు చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. టీచర్‌లకు మీటింగ్‌లు ఉన్న సమయాల్లో, అనారోగ్య కారణాలతో సెలవులు పెట్టిన సందర్భంగా సెంటర్‌లు మూసి ఉండటంతో పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందకుండా పోతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ఖాళీలు భర్తీ చేపట్టాలని లబ్దిదారులు కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదించా
- సూపర్‌వైజర్ శివలక్ష్మి

ఖాళీల పోస్టులపై ఉన్నతాధికారులకు ఇది వరకే నివేదించాం. ఎక్కడెక్కడ ఏయే పోస్టులు ఖాళీగా ఉన్నాయో వివరాలు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా భర్తీ చేసే సమయంలో ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. త్వరలో భర్తీ ప్రక్రియ చేపట్టే అవకాశం ఉంది.

యాంటీబయోటిక్ మందులు వాడొద్దు

- ఆస్పత్రి వద్ద ప్రతిజ్ఞ

నవతెలంగాణ-లింగంపేట్/భిక్కనూర్

ప్రజలు యాంటీబెటిక్ మందులు వాడవద్దని మండల వైద్యాధికారి డాక్టర్ హిమబిందు అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశ వర్కర్‌లు వైద్య సిబ్బం ది చేత యాంటీబెటిక్ మందులు వాడదని ప్రతిజ్ఞ చేయించారు. ఈ మందులు అధికంగా వాడటం వలన తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ పరమేష్, యాదగిరి, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

యాంటీబయోటిక్ వినియోగంపై అవగాహన..

భిక్కనూర్ : పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యాంటీబయోటిక్ వినియోగంపై సౌకర్య స్థాయి ప్రతిజ్ఞ హెచ్ఈఓ వెంకటరమణ అధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యాంటీబయోటిక్ వినియోగంలో బాధ్యతాయుతంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ప్రజలకు ప్రతి చిన్న జబ్బుకు యాంటీబయాటిక్ వాడడం మూలంగా జరిగే నష్టాలను వివరించారు. యాంటీబయాటిక్ మందులు ఫుల్ కోర్స్ వాడాలని వైద్యుల సిఫారసు మేరకు మాత్రమే వేసుకోవాలని తెలిపారు.

కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ చైతన్య, పల్లె దవఖాన డాక్టర్ ప్రశాంత్, ఫార్మసిస్ట్ స్వామి, ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ, డీఈవో సిద్ధార్థ్, హెల్త్ అసిస్టెంట్ సతీష్, ఆశలు, ఏఎన్ఎంలు, పాల్గొన్నారు.


లింగంపేట్: ప్రతిజ్ఞ చేస్తున్న ఆశావర్కర్‌లు, వైద్య సిబ్బంది

కళాశాలలో అధ్యాపకులు, తల్లిదండ్రుల సమావేశం



నవతెలంగాణ-సదాశివనగర్

ప్రభుత్వ జూనియర్ కళాశాల సదాశివ నగర్ లో మంగళవారం కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థుల తల్లిదండ్రులతో అధ్యాపకుల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కామారెడ్డి జిల్లా నోడల్ ఆఫీసర్ శ్రీ షేక్ సలాం హాజరైయ్యారు. కళాశాల ప్రిన్సిపల్ ఎండి అజ్మహల్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులకు జరుగుతున్న ఇబ్బందుల గురించి గైర్హాజరు అవుతున్న విద్యార్థుల గురించి చర్చించారు. గతంలో సాధించిన విద్యార్థుల ఫలితాలు విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతుల వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రకాష్, మల్లయ్య, అనంత్, సుధాకర్, లక్ష్మి, చంద్రశేఖర్, రాజేందర్, చందు, హసీనా, శంకర్, రాజ్ కుమార్, గౌతమ్, బుద్ధ సునీత రాజు లింబవ్వ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ


సదాశివనగర్: సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-సదాశివనగర్/ఎల్లారెడ్డి

నియోజకవర్గంలో పలు మండలాల్లో బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సూచనతో కాంగ్రెస్ నాయకులు మంగళవారం పంపిణీ చేశారు.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మండల పరిధిలోని రుద్రారం, మత్తమాల, అన్నాసాగర్ గ్రామాలలో పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, వివిధ కారణాలతో అనారోగ్యం పాలై చికిత్సకు ఖర్చు పెట్టుకోలేని వారికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకుంటుందని, ఇప్పటివరకు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషితో ఎంతోమందికి ఆర్థిక సహాయం అందించామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత, మాజీ జెడ్పిటిసి ఉషా గౌడ్,మాజీ ఎంపీటీసీ గురు ప్రతాప్,ఏఎంసీ డైరెక్టర్ గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి,పద్మారావు, దుర్గారెడ్డి,ఆశ ముళ్ల సాయిబాబా, సాల్మాన్, మైపాల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండలానికి 16 గ్రామాల్లో 34 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కులను వారి గృహాలకు వెళ్లి అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంగా రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్యా నాయక్, సీనియర్ కాంగ్రెస్ నేత మోహమ్మద్ ఇర్షాద్ ఉద్దీన్, పీఏసీఎస్ చైర్మన్లు మర్రి సదాశివ రెడ్డి, గంగాధర్, కోఆర్డినేటర్ వడ్ల రాజేందర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బాగయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-దోమకొండ/ఎల్లారెడ్డి/భిక్కనూర్

దోమకొండ మండల కేంద్రంలో గాంధీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, నాయకులు మంగళవారం ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్రబోయిన స్వామి, నర్సరెడ్డి, రామ స్వామి గౌడ్, సీతారాం మధు, , తాటిపల్లి శ్రీకాంత్, గోపాల్ రేడ్డి,సిద్ధారెడ్డి, నల్లపు శ్రీనివాస్, సీతారాం ప్రసాద్, రాజు, రాజేందర్, నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



దోమకొండ: ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు. భిక్కనూర్‌లో..

ఎల్లారెడ్డి : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి స్వీట్లు పంచారు. కురుమ సాయిబాబా మాట్లాడుతూ భారతదేశానికి మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్,మండల యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్, మైనారిటీ మండల అధ్యక్షులు గఫ్ఫార్, నాయకులు షేకవత్ అలీ,ప్రకాష్,మహిపాల్, అజ్మీరా నగేష్, సుదా సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూర్ : పట్టణ కేంద్రంతో పాటు రామేశ్వర్‌పల్లి, జంగంపల్లి, పెద్ద మల్లారెడ్డి ఆయా గ్రామాలలో తొలి మహిళా ప్రధాని, భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు సూర్యకాంత్ రెడ్డి ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు ఏలేటి రమేష్ రెడ్డి, శశికుమార్, చేపూరి రమేష్, ఏఎంసీ డైరెక్టర్ నాగర్తి రమేష్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి వినోద్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ చే పూరి రాజు, సీనియర్ కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అక్రమంగా అరెస్టు చేసిన రైతులను విడుదల చేయాలి


రాస్తారోకో చేపడుతున్న నాయకులు

నవతెలంగాణ-రామారెడ్డి

కొడం గల్ నియోజకవర్గం లోని లగచర్లలో అక్రమంగా అరెస్టు చేసిన ఎస్సీ ,ఎస్టీ ,బీసీ రైతులను బేషరతుగా విడుదల చేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను వంచిస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ స్వలాభం కోసం లగచర్లలో ఫార్మాసిటీ పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేసి, బలవంతంగా భూములను లాక్కోవాలని చూస్తుందని, అక్రమాలను అడ్డుకున్న రైతులను భయాందోళనలకు గురిచేసి అక్రమంగా అరెస్టు చేస్తున్నారని, రైతులను వంచించిన ప్రభుత్వం ఎక్కడ కూడా తిరిగి అధికారంలోకి రాలేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి త్వరలో అదే గతి పడుతుందని హెచ్చరించారు. అక్రమంగా అరెస్ట్ చేసిన రైతులను విడుదల చేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సలావత్ బుచ్చిరెడ్డి, మండల ప్రెసిడెంట్ రంగు రవీందర్ గౌడ్, మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి, యూత్ అధ్యక్షులు గడ్డం రవీందర్ రెడ్డి, గురజల నారాయణరెడ్డి, తుపాకుల రాజేందర్ గౌడ్, గర్గుల రాజా గౌడ్, కొత్తొల్ల గంగారం, పడిగెల శ్రీనివాస్, లింబాద్రి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వే వివరాలు పరిశీలించిన సబ్ కలెక్టర్



సూచనలు చేస్తున్న సబ్ కలెక్టర్

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో సమగ్ర సర్వేను మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుటుంబ సమగ్ర సర్వేను పక్కగా, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించి, ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఎంఈవో శంకర్‌తో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.

రైతులకు సన్ ఫ్లవర్ విత్తనాలు పంపిణీ



విత్తనాలు పంపిణీ చేస్తున్న వ్యవసాయ శాకఖాధికారి

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలోని రైతువేదికలో సాలూర మండల వ్యవసాయ శాఖ అధికారి శ్వేత రైతులకు ఉచితంగా సన్ ఫ్లవర్ విత్తనాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతుల కోసం ఉచితంగా పంపిణీ చేసిన సన్‌ఫ్లవర్ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒక పట్టాదారు రైతుకు 2 కిలోల సన్‌ఫ్లవర్ విత్తనాల బ్యాగు అందజేసినట్టు తెలిపారు. సాలూర మండలానికి 125 సన్ ఫ్లవర్ విత్తనాల బ్యాగులు వచ్చినట్టు వివరించారు. మంగళవారం 39 మంది రైతులకు సన్‌ఫ్లవర్ విత్తనాల బ్యాగులను పంపిణీ చేసినట్లు ఏఓ శ్వేత తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ మూక్తాదార్, సుజాత రైతులు తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



మెండోరా : సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-మోర్తాడ్/ముప్కాల్/మెండోరా

మోర్తాడ్ మండల కేంద్రంలో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాములు లబ్దిదారులకు మంగళవారం పంపిణీ చేశారు. అనారోగ్య సమస్యలతో కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన పలువురికి బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సీఎం సహాయ నిధి చెక్కులను మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అశోక్, గ్రామ సంఘం అధ్యక్షుడు జక్కం అశోక్, ఏఎంసి డైరెక్టర్ మైపాల్, లడ్డు గంగాధర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్ : ముప్కాల్ మండలం కొత్తపల్లి, వేంపల్లి గ్రామాల్లో మంగళవారం ఉదయం లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మగ్గిడి ముత్యంరెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కొత్తపల్లి గ్రామంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైడి చంద రవితో కలిసి లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి చెక్కులను అందజేశారు. గ్రామంలోని ఆరుగురు లబ్దిదారులకు సంబంధించిన రూ.1,78,500 చెక్కులను అందజేశారు. అదేవిధంగా వేంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన రాచర్ల విమల బాధిత కుటుంబానికి సైతం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు సీఎం రేవంత్ రెడ్డికి, నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సాగర్, మహిపాల్, నర్సారెడ్డి, కిషోర్, తిరుపతి రెడ్డి, రాజారెడ్డి, చిన్నారెడ్డి, మాజీ ఎంపీపీ, స్థానిక సొసైటీ చైర్మన్ జక్క రాజేశ్వర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్న గంగారాం, పార్టీ ఇంచార్జ్ మహేష్ యాదవ్, సీనియర్ నాయకులు కంచెట్టి, గంగామల్లు, రాజకుమార్, యూత్ నాయకులు దనేష్ యాదవ్, తెలు గోపి, బట్టు నర్సయ్య, హరీష్, జక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

మెండోర : మండలంలోని దూదిగాం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు సరస్వతి, బొమ్మెన వినోద్, కుంట మల్లేష్, కంచమ్మకు కాంగ్రెస్ నాయకులు చెక్కులు అందజేశారు. సిఎం సహాయనిధి మంజూరు చేయించిన బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్‌రెడ్డికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి బాల్కొండ మాజీ జడ్పిటిసి దోనుపాల గంగాధర్(సావెల్), నేల లింగన్న, పశుల శ్రీనివాస్, ఐలి శ్రీనివాస్, ఐలి రాజేందర్, రఫీ, సాగర్, సుధాకర్ లబ్దిదారులు పాల్గొన్నారు.

సర్వే వివరాలు ఆన్‌లైన్ నమోదుపై అవగాహన

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం చేపడుతున్న ఇంటింటి సమగ్ర సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంపై బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో తహశీల్దార్లకు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందికి, ఎన్యూమరేటర్లకు మంగళవారం అవగాహన కల్పించారు. సర్వే వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా ఆన్‌లైన్ చేయాలని మాస్టర్ ట్రైనర్స్ సూచించారు. సర్వే వివరాలను ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ డివిజన్ తహసీల్దార్లు పాల్గొన్నారు.

సోషల్ సెక్యూరిటీ ఆడిట్‌లో భాగంగా కస్తూర్బా పాఠశాలను సందర్శించిన ఎంఈఓ



నవతెలంగాణ-ఏర్గట్ల

సోషల్ సెక్యూరిటీ ఆడిట్‌లో భాగంగా ఎంఈఓ ఆనంద్‌రావ్ మంగళవారం కస్తూర్బా పాఠశాలను సందర్శించారు. అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు వాటి పట్ల విద్యార్థులను ఎలా రక్షించాలో, వాటిపట్ల ఎలాంటి జాగ్రత్తలను తీసుకోవాలో ఉపాధ్యాయినీలకు సూచించారు. పాఠశాలలోని రిజిస్టర్లను, వంట గదిని, తరగతి గదులను, మూత్రశాలలను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు తగు సలహాలను, సూచనలను అందించారు. కార్యక్రమంలో ఎస్‌వో సంధ్య, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

ఈనెల 21న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాక

నవతెలంగాణ-కంఠేశ్వర్

సమగ్ర కులగణన చైతన్య యాత్రలో భాగంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఈ నెల 21 గురువారం నిజామాబాద్‌కు రానున్నట్టు జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ తెలిపారు. మంగళవారం నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 21 ఉదయం 11 గంటలకు కులగణన చైతన్య సదస్సు అన్ని కులాల నాయకులతో నిజామాబాద్ నగరంలో నిర్వహించనున్నట్టు వివరించారు. సదస్సులో అన్ని బీసీ కుల సంఘాలు నాయకులు పాల్గొనాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్స ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఈ సమావేశం అనంతరం కులగణన తీరు తెన్నులను పరిశీలించడానికి ఒక గ్రామాన్ని సందర్శించి, ప్రజలను, ఎన్యుమరేటర్‌లను కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతారని తెలిపారు. ఈ సమావేశంలో ఆకుల ప్రసాద్, పోల్కం గంగాకిషన్, కరిపే రవీందర్, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, శ్రీలత గంగాధర్, సంతోష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతులు తమ పంట పొలాల్లో వరి కొయ్యలను కాల్చొద్దు

నవతెలంగాణ-ఏర్గట్ల

వరి కోతలు చివరి దశలో ఉన్నందున పంటకోసిన తర్వాత రైతులు ఎట్టిపరిస్థితుల్లోనూ వరి కొయ్యలను కాల్చవద్దని మండల వ్యవసాయాధికారి వైష్ణవ్ ఒక ప్రకటనలో తెలిపారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల నేలపై, పర్యావరణంపై చెడు ప్రభావం పడుతుందని, పంటకు ఉపయోగపడే సూక్ష్మజీవులు తగ్గిపోయి, విలువైన పోషకాలు ఆవిరైపోతాయని తెలిపారు. కాల్చడానికి ప్రత్యామ్నాయంగా ఎస్ఎస్‌పీ లాంటి ఎరువులను వాడి పొలంలోనే కుళ్ళిపోయేలా చేస్తే భూసారం పెరిగి, రైతుకు మంచి దిగుబడి వస్తుందన్నారు. రైతులకు ఈ విషయంపై సందేహాలుంటే మండల వ్యవసాయాధికారిని గాని విస్తీర్ణాధికారిని గాని సంప్రదించాలని కోరారు.

ఇందిరా గాంధీ సేవలు మరువలేనివి

- రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్



కంఠేశ్వర్‌లో..



కమ్మర్‌పల్లిలో..

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇందిరాగాంధీ సేవలు మరువలేనివని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ భవన్‌లో భారత మొదటి మహిళా ప్రధాని ఉక్కు మహిళ ఇందిరాగాంధీ 107వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని, ఆమె ప్రధానమంత్రిగా ప్రపంచ దేశాల సరసన భారత్ దేశాన్ని ఉన్నతమైన దేశంగా నిలబెట్టిందని తెలిపారు. బ్యాంకుల జాతీయకరణం చేయడం, ఘరీభీ హటావో నినాదం, హరిత విప్లవం, 20 సూత్రాల పంచవర్ష ప్రణాళికల ద్వారా దేశ ప్రజల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఇందిరాగాంధీ మరణించిన రోజున ఉత్తర భారతం అంధకారంలోకి వెళ్లిందని, ఆమె మరణించిన రోజున పోచంపాడులో సభ నిర్వహిస్తున్న తాము అత్యవసరంగా ఢిల్లీకి వెళ్లాలమని, ఆమె మరణాంతరం రాజీవ్‌గాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశాన్ని ముందుకు నడిపారని, ఇందిరాగాంధీ కుటుంబం ప్రజల కోసం తమ జీవితాలను త్యాగం చేసిన కుటుంబమని కొనియాడారు. ప్రతి ఒక్క కార్యకర్త రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరికి టికెట్ వచ్చిన అందరూ కలిసి పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, జిల్లా సేవాదళ్ సంతోష్, నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రీథం, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్, డిసిసి డెలిగేట్ ప్రమోద్, మహిళా కాంగ్రెస్ నాయకులు చంద్రకళ, ఉష, మలైకా బేగం, విజయలక్ష్మి, ధర్మగౌడ్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సాయిలు సంగెం, మాజీ మేయర్ ఆకుల సుజాత, అపర్ణ, సాయికుమార్, అడెం ప్రవీణ్ కుమార్, ముషు పటేల్, స్వప్న, ఆకుల మహేందర్ పాల్గొన్నారు.

నిజామాబాద్ : మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. భారతదేశ తొలి మహిళా ప్రధానిగా దేశానికి సేవలందించిందని కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాములు, అశోక్, గంగాధర్, శ్రీధర్, ప్రవీణ్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ జయంతి వేడుకలు..

కమ్మర్‌పల్లి : మండలంలోని ఉప్లూర్‌లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకెట రవి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన మహామనిషి ఇందిరా గాంధీ అని కొనియాడారు. ఇందిరాగాంధీ ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. దేశంలోని పేదలను అభివృద్ధిలోకి తీసుకురావడానికి ఎంతగానో కృషిచేశారని, ఇందిర గాంధీ దేశానికి చేసిన సేవలు మరవలేనివన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి పాటుపడిన అలసట తెలియని స్త్రీ శక్తి, గరీబి హటావో అనే నినాదంతో పేదలకు భూములు పంచిన ధీరవనిత, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ అని కొనియాడారు. ఇందిరాగాంధీని స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ముల రవీందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి తక్కురి దేవేందర్, నాయకులు నిమ్మ రాజేంద్రప్రసాద్, నూకల బుచ్చి మల్లయ్య, మాజీ సి డి సి చైర్మన్ కొమ్ముల రాజేశ్వర్, మాజీ సర్పంచ్ బద్దం రమేష్ రెడ్డి, మారుపాక నరేష్, బద్దం రాజేశ్వర్, కార్యకర్తలు తదితరులు.

నూతన ఆలోచనలతో మంచి వ్యవస్థాపకులుగా మారాలి

- టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి



మాట్లాడుతున్న టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ యాదగిరి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నూతన ఆలోచనలతో మంచి వ్యవస్థాపకులుగా మారాలని టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి తెలిపారు. తెలంగాణ యూనివర్సిటీ, మేనేజ్‌మెంట్ డిపార్ట్మెంట్ విద్యార్థులు గ్లోబల్ ఎంటర్ప్రీనియోర్షిప్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు ఎంటర్ప్రీనియోర్షిప్ స్కిల్స్ పంచుకోవాలని, భవిష్యత్తులో అందరూ నూతన ఆలోచనలతో మంచి వ్యవస్థాపకులుగా మారాలని కోరారు. గౌరవ అతిథులుగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఆరతి మాట్లాడుతూ.. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో ఉత్సాహంతో పాల్గొనడం చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని అన్నారు. వ్యాపార మెలకువలు ఇంకా నేర్చుకోవాలని సూచించారు. తమ తమ రంగంలో విజయం సాధించిన ఔత్సాహిక వ్యవస్థాపకులు, శిల్పి ధర్మేంద్ర కిరణ్, ఆటో మొబైల్ రంగ నిపుణుడు ఆరుగొండ రవి, ఆహార ఉత్పాదనలు నిపుణుడు మోహన్ పాల్గొని వారి వ్యాపార అనుభవాలను పంచుకున్నారు. ప్రోగ్రాం డైరెక్టర్, విభాగ అధిపతి ప్రొఫెసర్ ఆంజనేయులు కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన బిజినెస్ క్విజ్‌లో న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ వాణి, రాజేశ్వరి వ్యవహరించారు. బిజినెస్ ప్లాన్ పోటీలకు ప్రొఫెసర్ అపర్ణ, ఖైసర్ వ్యవహరించారు. కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ రాథోడ్, డాక్టర్ అలోక్ విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్షనర్ల బాధలను పట్టించుకోండి



ధర్నా చేస్తున్న ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న దృష్ట్యా ప్రజల్లో భాగస్వాములైన పెన్షనర్ల సమస్యలను కూడా పట్టించుకోవాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పెన్షనర్ల సమస్యలైన పెండింగులో ఉన్న నాలుగు డిఏలు విడుదల చేయాలని, నగదు రహిత వైద్యం అన్ని కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రుల్లో అనుమతించాలని, పిఆర్‌సిసీ 30శాతం ఫిట్మెంట్‌తో అమలు చేయాలని, కమిటీషన్‌పై హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని, వెల్‌నెస్ సెంటర్ నందు స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించాలని తదితర డిమాండ్లతో ఈ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును కలిసి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే రామ్మోహన్‌రావు, డివిజన్ అధ్యక్షులు సిర్ప హనుమాన్లు, కార్యదర్శి ప్రసాద్‌రావు, జిల్లా నాయకులు లావు వీరయ్య భన్సీలాల్, భోజారావు, రాధాకృష్ణ, జార్జ్, దీన సుజాన, లలిత, లక్ష్మీనారాయణ, హమీదుద్దీన్, రాజేందర్, మధుసూదన్, శిర్ప లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షులుగా సున్నపు వడ్డెన్న



వడ్డెన్నను సన్మానించిన సంఘం సభ్యులు

నవతెలంగాణ-ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జానకంపేట పెద్దమ్మతల్లి ఆలయ ఆవరణలో ఎడపల్లి మండల ముదిరాజ్ సంఘం కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథిగా ముదిరాజ్ సంఘం పెద్దలు యాసాడ నరసింహులు హాజరయ్యారు. ఎడపల్లి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా సున్నపు ఓడ్డెన్న అంబం (వై), ప్రధాన కార్యదర్శిగా జనార్ధన్ (జైతాపూర్), ఉపాధ్యక్షులుగా యాసాడ రాజకుమార్ (ఎడపల్లి) పుల్కా స్వామి (ఏఆర్పి క్యాంప్), గుండె గణేష్ (తానాకలాన్), కొండ జంబు కుర్నాపల్లి, సంయుక్త కార్యదర్శిగా జోడు నరసింహులు (కుర్నాపల్లి), కోశాధికారిగా కొండ అశోక్ (కుర్నాపల్లి), కార్యదర్శులుగా గండి మనోజ్ కుమార్ (ఎడపల్లి), సహాయ కార్యదర్శులుగా సున్నపు అశోక్ పోచారం, కే స్వామి (జైతాపూర్), శ్రీనివాస్ (జమలం), సలహాదారులుగా పెసరి ఆంజనేయులు (వడ్డేపల్లి), కుంట శ్రీనివాస్ (మంగల్‌పాడ్), గుండారం సాయిలు (ఎడపల్లి), బండారి నరసింహులు (ఏఆర్‌పి క్యాంప్), మల్కయ్య అంబం(వై), కిష్టాపురం నరసింహులు జైతాపూర్, సిరివేని రవి వడ్డేపల్లితో పాటు ముదిరాజ్ సంఘం నాయకులు యాసాడ నరసింహులు నూతనంగా ఎన్నికైన మండల కార్యవర్గ సభ్యులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిస్క గంగాప్రసాద్, ఆయా గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

అభ్యాసన అభివృద్ధి కార్యక్రమ అమలు తీరు పరిశీలన



మాట్లాడుతున్న విద్యాశాఖాధికారి అంజనేయులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో అభ్యాసన అభివృద్ధి కార్యక్రమం అమలు తీరుపై మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు మంగళవారం పరిశీలించారు. విద్యార్థుల బోధన విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. విద్యార్థులకు సృజనాత్మకమైన విద్యాబోధన అందించాలని ఆయన పేర్కొన్నారు. అభ్యాసన అభివృద్ధి బోధనపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మొదటిసారిగా తమ పాఠశాలకు విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులును ఉపాధ్యాయ బృందం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.వెంకటలక్ష్మి, పిఆర్‌టియు మండల అధ్యక్షులు టి.సోమలింగంగౌడ్, ఉపాధ్యాయులు కృష్ణ, రాజేశ్వర్, సాయన్న, ప్రభాకర్, రాములు, రాధా, లక్ష్మీ దేవమ్మ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్ బీఎడ్ విద్యార్థులకు

యూనివర్సిటీ మెయిన్ క్యాంపస్‌లో హాస్టల్ సీట్లు ఇవ్వాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్



మాట్లాడుతున్న విఘ్నేష్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని సారంగాపూర్ బీఎడ్ కళాశాల విద్యార్థులకు యూనివర్సిటీ మెయిన్ క్యాంపస్‌లో హాస్టల్ సీట్లను ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ యూనివర్సిటీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ.. తెలంగాణ యూనివర్సిటీలో ఎంట్రన్స్ పరీక్ష రాసి సీట్లు పొందిన ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్పొరేట్ తరహాలో పెంచిన హాస్టల్ డిపాజిట్‌లను తగ్గించాలన్నారు. ఓసి, నాన్ స్కాలర్‌షిప్ విద్యార్థులకు హాస్టల్ డిపాజిట్‌కు రూ.18వేలు డిపాజిట్ చేయించడం బాధాకరమని వాటిని వెంటనే తగ్గించాలని యూనివర్సిటీ అధికారులను కోరారు. అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలను పెంచాలన్నారు. లైబ్రరీలో కాంపిటేటివ్ పుస్తకాలను అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. ఆర్గానిక్ కెమిస్ట్రీ విద్యార్థులకు ల్యాబ్ సౌకర్యాలను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రాజ్‌కుమార్, యూనివర్సిటీ అధ్యక్షులు శివ, నాయకులు దినేష్, చిత్రు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం నవంబర్ 20, 2024 www.navatelangana.com

సౌడమ్మ బోనాలు


బోనాల ఊరేగింపు

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో సౌడమ్మ బోనాలను మంగళవారం నిర్వహించారు. బోనాలతో గ్రామంలో వీధులగుండా ఆలయానికి చేరుకున్నారు. డోలు చప్పుళ్ళతో, డీజే ఏర్పాటు చేసి యువకులు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు, మహిళలు, చిన్నారులు, పాల్గొన్నారు.

'త్రిపుర బుక్ఆఫ్ రికార్డ్స్'లో చోటు సాధించిన అద్వైతరెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



'త్రిపుర బుక్ఆఫ్ రికార్డ్స్'లో చోటు సాధించిన వి.అద్వైతరెడ్డిని విజయ్ హైస్కూల్ పాఠశాల కార్యదర్శి డాక్టర్ అమృతలత అభినందించారు. విజయ మాధవి సేవా సాంస్కృతిక అకాడమీ ఆధ్వర్యంలో 7వ కార్తీకమాస నృత్యోమహోత్సవం నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, హైదరాబాదులో ఈ నెల 17న ఆదివారం జరిగింది. రాష్ట్రంలోని వివిధ పాఠశాలలకు చెందిన 333 మంది బాలికలు పాల్గొన్న ఈ నృత్యోత్సవంలో విజయ్ హైస్కూల్లో 7వ తరగతి చదువుతన్న వి.అద్వైతరెడ్డి పాల్గొని మెమోంటో, ప్రశంసాపత్రంతో పాటు త్రిపుర బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకుంది. ఈ సందర్భంగా వి.అద్వైతరెడ్డిని పాఠశాల కార్యదర్శి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

వినియోగదారులకు మెరుగైన రక్షణ

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక వినియోగదారుల రక్షణ చట్టంలో అనేక రకాల సంస్కరణలు తీసుకువచ్చారని ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు. మంగళవారం నిజామాబాద్‌లోని మహేశ్వరి భవన్‌లో కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వినియోగదారుల రక్షణ కోసం స్వచ్ఛందంగా సిసిఐ రెండు రోజులపాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో భాగస్వామి అయిన వినియోగదారుల సంఘాల ప్రతినిధులను ఎమ్మెల్యే స్వయంగా అభినందించారు.

మొత్తంలో 50శాతం ప్రభుత్వం చెల్లించాలి..

సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్న మొత్తంలో 50శాతం ప్రభుత్వం చెల్లించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి ద్వారా 84మందికి రూ.25,65,000 విలువ గల చెక్కులు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15, 20శాతం మాత్రమే చెల్లిస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో సీఎంఆర్ఎఫ్ అప్లై చేసుకున్న మొత్తంలో 50శాతం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

దళిత నాయకులపై దాడిని ఖండిస్తున్నాం

- మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య
- ఇన్చార్జి పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు


ఇంచార్జి ఎస్పీకి వినతిపత్రాన్ని అందజేస్తున్న చెన్నయ్య, తదితరులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

దళిత నాయకులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య తెలిపారు. సోమవారం నిజామాబాద్ మేయర్ భర్త చంద్రశేఖర్‌పై హత్యయత్నం జరగగా ఈ విషయమై మంగళవారం ప్రుడెన్స్ హాస్పిటల్‌లో దళిత నాయకులతో కలిసి పరామర్శించారు. దళిత నాయకుడిపై హత్యయత్నం చేయటం చాలా బాధాకరమని దళిత నాయకుల ఎదుగుదలను చూసి ఓర్వలేక భౌతిక దాడులకు పాల్పడుతున్న దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. సమగ్ర విచారణ చేసి ఈ దాడి వెనక ఉన్న వారందరిని కఠినంగా శిక్షచాలని కోరుతూ ఇంచార్జి కమిషనర్ సింధు శర్మను కలిసి ఫిర్యాదు చేశారు. నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. నాయకులు బూర్గుల వెంకటేశ్వర్లు, ఎడ్ల నాగరాజు, అనాంపల్లి ఎల్లం, అలుక కిషన్, అంగరి ప్రదీప్, నీలగిరి రాజు, నాంది వినయ్, స్వామి దాస్, సుశీల్ కుమార్, దేవిదాస్, బాలారాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై లైంగికదాడులను ఆపాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మహిళలపై పెరుగుతున్న లైంగికదాడులను ఆపాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.స్వరూపరాణి తెలిపారు. మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరూపరాణి మాట్లాడుతూ.. మహిళలపై దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న అత్యాచారాలను ఆపాలని అన్నారు. మహిళలకు రాజకీయ, విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో 33శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని, పార్లమెంట్‌లో గీతాముఖర్జీ మహిళా బిల్లు ప్రవేశపెట్టారని తెలిపారు. కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా నాయకులు, జయమ్మ రేవతి, లలిత, పవిత్ర, సావిత్రి, యూ భారతి, పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని మహిళా పాలిటెక్నిక్ విద్యార్థులతో క్యాంపస్ ఆవరణలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ.. గత కొన్నేండ్లుగా నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నా పాలకులు పట్టించుకోవడంలేదని తెలిపారు. ఎన్నికల సమయంలో హామీలు ఇస్తున్నా.. అధికారంలో వచ్చిన తర్వాత అమలు చేయడం లేదన్నారు. ఇంజనీరింగ్ విద్య కోసం విద్యార్థులు హైదరాబాద్ వెళ్లి చదువుకోవలసి వస్తుందని తెలిపారు. జిల్లాలో యూనివర్సిటీ ఉండి కూడా ఇక్కడ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయకపోవడం పాలకుల చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రిన్స్, జిల్లా కోశాధికారి దేవిక, నాయకులు రాహుల్, సాయి కిరణ్, రాజు, మౌనిక, శ్రీజ, తదితరులు పాల్గొన్నారు.

రైతునేస్తంపై వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ పంటలపై చర్చ నిర్వహించారు. వరి కొయ్యలు కాల్చేయడం వలన కలిగే నష్టాలు, కుళ్లింపచేయడం వలన రైతులకు కలిగే ఉపయోగాలపై కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

వైద్యశాఖ మంత్రిని కలిసిన ఆర్ఎంపి, పిఎంపిలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఆర్ఎంపి, పిఎంపి సంఘాల ఉమ్మడి వేదిక రాష్ట్ర నాయకులు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను సంగారెడ్డిలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్ఎంపి, పిఎంపి సంఘాల ఉమ్మడి వేదిక నాయకులు ఎస్.వెంకట్ రెడ్డి, ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి పులగం మోహన్, చంద్ర శేఖర్ కలిసి "ఉమ్మడి వేదిక" తరుపున ప్రొఫెసర్ కోదండరాం, జన విజ్ఞాన దర్శని టి. రమేష్ ఆధ్వర్యంలో "రాష్ట్ర మహా సభపై మంత్రితో మాట్లాడారు.

తూకం అయిన మూడు రోజులకే ఖాతాల్లో డబ్బులు

- రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కిసాన్ ఖేత్, రాష్ట్ర అధ్యక్షులు సుంకెట అన్వేష్‌రెడ్డి
- కొనుగోలు కేంద్రం పరిశీలన

నవతెలంగాణ-ఏర్గట్ల


తూకాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్

ధాన్యం తూకం అయిన మూడు రోజులకే రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు వేస్తుందని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కిసాన్ ఖేత్, రాష్ట్ర అధ్యక్షులు సుంకెట అన్వేష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని అన్వేష్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంటా అయిన మూడు, నాలుగు రోజుల్లోనే రైతు ఖాతాల్లో డబ్బులు పడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం క్వింటాలు సన్నాలకు 500 బోనస్ కూడా వారం రోజుల్లోపు వేస్తుందని అన్నారు. రుణమాఫీ డబ్బులు కూడా బడ్జెట్ ప్రకారం రైతుల ఖాతాల్లో జమ కావడం ఖాయమని, రైతులు అధైర్య పడవద్దన్నారు. రైతులు ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రా లను ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తాళ్లరాంపూర్ పీఏసీఎస్ చైర్మన్ పెద్దకాపుల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ జీకే శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శివన్నోళ్ల శివకుమార్, మండలాధ్యక్షులు సోమ దేవరెడ్డి, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడేం గంగాప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొరిపెల్లి లింగారెడ్డి, కిసాన్ ఖేత్ మండలాధ్యక్షులు ముస్కు మోహన్‌రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన, కవితల పోటీలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నెహ్రూ యువ కేంద్ర ఇందూర్ భారతి సంయుక్త ఆధ్వర్యంలో యువతీ యువకులకు తెలుగు కవితలు, వ్యాసరచన, తెలుగు భాషా సంబంధించిన ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు ఎన్‌వై కోఆర్డినేటర్ శైలి బెల్లాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనేవారు 15 నుంచి 29 సంవత్సరాల మధ్యలో ఉండాలని సూచించారు. వ్యాసం, కవితలు కేవలం తెలుగు భాషలో మాత్రమే రాయాలని, ఉపన్యాసం కేవలం తెలుగు భాషలో మాత్రమే చెప్పాలని పేర్కొన్నారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన వారికి రూ.2000, రూ.1000 నగదు బహుమతి అందించనున్నట్లు సూచించారు. ఈ పోటీలను 21న నెహ్రూ యువ కేంద్ర సుభాష్‌నగర్ నిజామాబాద్‌లో ఉదయం 10గంటలకు పాల్గొనాలని తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు తమ పేరు, వివరాలను వాట్సాప్ 9100435410 ద్వారా నమోదు చేసుకోవాలని అధికారిని శైలి బెల్లాల్ పేర్కొన్నారు.

చేపలు పట్టేందుకు వెళ్లి వ్యక్తి మృతి

నవతెలంగాణ-భీంగల్ రూరల్

చేపలు పట్టేందుకు వెళ్లి వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన మండలంలోని బాబాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మహమ్మద్ ఇస్మాయిల్ (33) అనే వ్యక్తి బాబాపూర్ గ్రామ సమీపంలోని బాబకుంటలో చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు అతను కుంటలో పడి చనిపోయాడు. మృతుడి భార్య రుక్సానా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై జి.మహేష్ తెలిపారు. మృతుడికి కొడుకు ఉన్నారు.

వడ్డేపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. రాకాసిపేట్ కంటి ఆసుపత్రి వైద్యులు సతీష్ కంటి పరీక్షలు నిర్వహించారు. 55 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, 15 మందికి మోతిబిందు ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. మోతిబిందు కలిగిన వారికి ఉచితంగా కంటి వైద్య పరీక్షలను నిర్వహించినట్లు కంటి వైద్యులు సతీష్ తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ జిల్లా ఆర్గనైజర్ సూర్యనారాయణ, లయన్స్ ప్రతినిధులు, కదం ప్రకాష్ రావు, మనోజ్ కుమార్, బంజ శంకర్, లయన్స్ కంటి ఆసుపత్రి రాకాసిపేట్ వైద్య సిబ్బంది, స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జన గోడప్రతుల ఆవిష్కరణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో డిసెంబర్ 1న నిర్వహించనున్న మాలల సింహగర్జనకు జిల్లా వ్యాప్తంగా మాలలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని మాల మహనాడు జిల్లా అధ్యక్షులు విజయ్, ఉపాధ్యక్షులు రాజేందర్ కోరారు. మంగళవారం డిచ్‌పల్లి మండల కేంద్రంలో మాలల సింహగర్జన గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు విజయ్ మాట్లాడారు. కార్యక్రమంలో మాలమహనాడు జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్, కోకన్వీనర్లు లక్ష్మణ్, పాశం కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతదేశ ఉక్కు మహిళ మాజీ ప్రధాన ఇందిరా గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో మండల అధ్యక్షులు బొదిరే స్వామి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెజ్జోరా మాజీ ఎంపీటీసీ మూడేళ్ల అశోక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు నాగేంద్రబాబు, జిల్లా ఉపాధ్యక్షులు వాకా మహేష్, చరణ్‌గౌడ్, సాయిబాబా, మనోజ్, జాన్సన్, రంజిత్, జీశన్, దినేష్, అదనాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

నవతెలంగాణ-కంఠేశ్వర్

డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయి ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్టు జిల్లా సంక్షేమ అధికారి, మహిళ శిశు దివ్యాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ రసూల్ బి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గల 10-17 సంవత్సరాలలోపు దివ్యాంగ బాల, బాలికలకు, 18 నుంచి 54 సంవత్సరాలలోపు దివ్యాంగులు ఈ ఆటల పోటీలలో పాల్గొనాలని పేర్కొన్నారు. ఆసక్తి గల దివ్యాంగ బాల, బాలికలు నవంబర్ 21న ఉదయం 9 గంటలకు జిల్లా క్రీడా మైదానం (పాత కలెక్టర్ గ్రౌండు) నిజామాబాద్ నందు ఉదయం 10.30 గంటల వరకు హాజరై తప్పని సరిగా సదరం వైద్య ధృవపత్రం, ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో వారి పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

డాటా ఎంట్రీపైన శిక్షణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల సర్వేకు సంబంధించిన డాటా ఎంట్రీపై మంగళవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ ఆర్.డి.ఓ రవి పాల్గొని సర్వేకు చేపట్టవలసిన డేటా ఎంట్రీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ మండలాల తహసీల్దార్లు ప్రభాకర్, వెంకట్రావు, ఎంపీడీవో రవీందర్, లక్ష్మారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్‌లు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

నవతెలంగాణ-ఏర్గట్ల


భూమిపూజ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మండలంలోని తడపాకల్ గ్రామంలో స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎస్.డీ.ఎఫ్) నిధుల ద్వారా మంజూరైన పనులకు మంగళవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు జింక అనిల్ మాట్లాడుతూ.. బాల్కొండ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్‌రెడ్డి చొరవతో ఎస్.డీ.ఎఫ్ నిధులు గ్రామానికి మంజూరు అయినట్టు తెలిపారు. ఇందులో భాగంగా మాదిగ సంఘం ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.2 లక్షల 50 వేలు, విశ్వ బ్రాహ్మణ సంఘం ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.2 లక్షల 50 వేలు, పాత హనుమాన్ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.1 లక్ష 50 వేలు, మొత్తం రూ.6 లక్షల 50 వేలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా కుల సంఘాల సభ్యులు సునీల్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

డ్రైనేజీ వ్యవస్థను సరిచేసుకోవాలి

- సీపీఐ(ఎం) నాయకుల సూచన

నవతెలంగాణ-మాక్లూర్



ఎస్ఆర్ కళాశాల బిల్డింగ్ వెనకాల డ్రైనేజీ వ్యవస్థ లేక దోమల బెడదతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ(ఎం) నాయకులు తెలిపారు. మంగళవారం దాస్‌నగర్‌లోని ఎస్ఆర్ కళాశాలను నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు కొండ గంగాధర్ మాట్లాడుతూ.. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక దాస్‌నగర్ కార్మికుల ఇళ్లల్లోనికి మురికి నీరు రావడంతో పిల్లలకు, వృద్ధులు రోగాల పాలవుతున్నారన్నారు. స్థానిక వ్యక్తి సంపంగి వెంకట్ దోమకాటు వల్ల అనారోగ్యానికి గురై మరణించారని తెలిపారు. కళాశాల పిల్లలకు కూడా డెంగ్యూ వ్యాధి సోకే అవకాశం ఉందని, కాబట్టి డ్రైనేజీ వ్యవస్థను సరి చేసుకోవాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. కార్యక్రమంలో సంపంగి సాయిలు, ద్యారంగుల శ్రీనివాస్, బండారి ఆనంద్, రేవని సుదర్శన్, రాపనిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని పాండురంగ ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి 1996-1997 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంవత్సరం విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులు హాజరై పూర్వ విద్యార్థులందరితో మనస్ఫూర్తిగా ముచ్చటించారు. పూర్వ విద్యార్థుల మధ్య ఉన్నత స్థాయి స్నేహం, స్మృతులను సజీవం చేస్తూ, అందరూ ఆనందంగా కాలక్షేపం చేశారు. అలాగే, పాఠశాలలో విద్య, శ్రేయస్సుకు సంబంధించిన ఎన్నో స్ఫూర్తిదాయక క్షణాలను పున్ణస్మరించుకున్నారు.

గ్రామపరిరక్షణ సమితి అధ్యక్షులుగా శ్రీకాంత్ యాదవ్

నవతెలంగాణ-ముప్కాల్


ఎన్నికైన పరిరక్షణ సమితి బృందం

గ్రామపరిరక్షణ సమితి అధ్యక్షులుగా ముక్కపల్లి శ్రీకాంత్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు గ్రామ సమితి సంఘ పెద్దలు టి.సాయన్న, గద్దల గంగారాం తెలిపారు. సోమవారం రాత్రి ఈ నూతన సమితిని గ్రామంలోని అన్ని కులాల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గైని సంజీవ్ థామస్, సహాయ కార్యదర్శులుగా కట్ట మహేష్, తాడూరి గంగాధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జక్కుల రాము, మ్యాక శివ కుమార్, ఉపాధ్యక్షులుగా సాగర్ గౌడ్, చిన్న బాల్ రాజ్, కల్లు స్వామి, పూసవర్ల శ్రీధర్, అనికేశి నడ్పీ రాజన్నతో పాటు మరో 15 మంది సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆయా కులాల సంఘ పెద్దలు, సంఘ సభ్యులు, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయండి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న దేశవ్యాప్తంగా జరిగే నిరసన ప్రదర్శనలో రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఆకుల పాపయ్య పిలుపునిచ్చారు. మంగళవారం ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో డిచ్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలు చేపడుతుందని అన్నారు. వ్యవసాయ రంగంలో తెచ్చిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రైతాంగం ఉద్యమం నడిచిందని రైతు ఉద్యమానికి ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పి లిఖిత పూర్వకంగా వారి డిమాండ్లను నెరవేస్తామని ఇచ్చిన హామీని అమలు పరచడం లేదని వారన్నారు. ఈ సమావేశంలో ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య, రైతు నాయకులు మచ్చర్ల నాగయ్య, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు వాసరి సాయినాథ్, నాయకులు దేవా స్వామి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IIADDL.DISTRICT JUDGE AT SANGAREDDY
IA NO. 214 OF 2022
IN
O.S.No. 186 OF 2017

Between:-
Smt.HanisanpallyNirmal.
...Petitioner / Plaintiff.
A N D
Sri.Chinnagari Ravinder Reddy & others.
...Respondents / Defendants.
1. Sri.Duddela Naveen Reddy S/o. DuddelaNarsa Reddy, Age:33 years, Occ: Business, R/o.H.No.7-95/1, Macherla, Armur, Nizamabad. R-35.

WHERE AS the Petitioner / Plaintiff has filed above Petition in IA No.214 of 2022 to implead you (mentioned the above) as the defendant in the above suit in OS No.186 of 2017, which is pending before the Hon'ble II Addl. District Judge, at Sangareddy, Telangana. The said Petition is posted on dated:29-11-2024 for your appearance. You are hereby required to appear in the Court on that day at 10.30 A.M. either in person or Pleader, failing which the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT//
M. ANTHAIAH,
Advocate,
Sangareddy Town & District.
Cell:9032815639 / 9490184879.

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No.694 of 2017

Between :
M/S TRIL Biotech Pharmaceuticals (P) LTD
...Plaintiff
And
M/S Sri Balaji Medical Agencies Rep by its Proprietor N.Srinivas
...Defendant

To,
M/S Sri Balaji Medical Agencies Rep by its Proprietor N.Srinivas Balaji Medical Hall, H.No 4-6-94 & 95 Opp to Devidas Hospital, Kasbgalli, Nizamabad.

Whereas the above named Plaintiff had filed a suit Recovery of Amount against you before the Hon'ble VII Junior Civil Judge, City civil court, Hyderabad. The said case is posted on 3/12/2024 for your appearance and you are hereby required to appear personally or duly authorized by your agent or counsel on the said date before the said court. Otherwise the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)
S.Jasvanth Kour
Advocate
O/o H.No.7-1-302/62, Dasarambasthi, B.K.Guda, S.R.Nagar, Hyderabad
(C) 9396437067

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE AT:: NIZAMABAD.
I.A. No. 1355 of 2024
IN
A.S. No. of 2024

Between:-
Sri.Premanandam S/o John aged 59 years, Occ: Retired employee R/o H.No. 11-1-455, Chandrasekhar colony, Nizamabad.
...Petitioner/ Appellant/Defendant
And
S.Chandra sekhar s/o Bojanna age 49 years, Occ: Business R/o H.No. 6-19- 73, Adarshnagar, Nizamabad.
..Respondent/Plaintiff

To,
S.Chandra sekhar s/o Bojanna age 49 years, Occ: Business R/o H.No. 6-19- 73, Adarshnagar, Nizamabad

Whereas above named petitioner/Appellant/plaintiff has made a delay petition against you, You are hereby warned to appear in this court in person by a Pleader duly instructed on this 10 th day of December 2024 at 10.30'o clock in the forenoon, to show cause against the application failing which the said application will be heard and determined exparte.

Take notice that in default of your appearance on the day above mentioned the suit will be determined in your absence.

// BY THE ORDER OF THE COURT //
Sd/
J. Venkateshwar B.com.LLM.
And N. Santosh, M. Shyam Babu
Advocates
H.No 6-14-32 Namdevwada, Nizamabad
Cell No., 9866228425

AUCTION NOTICE
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT: BODHAN
E.P.No. 34 OF 2019
IN
O.S.No. 30 OF 2005

Between:-
Sri Jilkar Madhav Rao S/o Late Sayanna, Hindy, aged about: 67 years, Occ: Agriculture R/o House No.4-57, Amdapur Village, RM: Bodhan, District:Nizamabad-503180.
..D.H.R.
And
1. Smt. Laxmi w/o Late Suryakanth, Hindu, aged about: 65 years Occ; Household,
2. Smt. Radha D/o Late Suryakanth, Hindu, aged about: 45 years; Occ: Household;
3. Sri Srinivas S/o Late Suryakanth, Hindu, aged about: 40 years; Business; All R/o H.No.2-6-433, Narsi Road, Bodhan Town and Mandal, District Nizamabad Telagana-503185.

To
The General Public

The above E.P. is filed by the D.H.R. for recovery of E.P. Amount against above JDR's as the J.D.R.'s failed to pay the E.P. Amount to the DHR, as such the Hon'ble Court is ordered to sell the below mentioned Schedule Property of the J.D.R. In the Public Auction which will be held on 23-12-2024 at 10:30 AM Anybody is interested to purchase the below mentioned property my participate in t the public auction which will be held on: 23-12-2024 at 10:30 AM, at the premises of Senior Civil Judge Court Bodhan and purchased the property as per the conditions of the court.

DESCRIPTION OF SCOPE
All that the piece and plece of RCC Roffed House bearing H.No.2-6-433 (1/10 share) admeasuring 47.0" X 36.0" Situated at Narsi Road, Bodhan Town and Mandal, District Nizamabad 503185 Telangana,
bounded by
EAST: Open Place of JDRS
WEST: House & Open Place of JDRS
NORTH: Waranda of JDRS
SOUTH: Open Place and Road
(DHR Value of Rs. 10.00 Lakhs)

// BY ORDER OF THE COURT //
K. Dattatri Rao
Advocate - Bodhan
Cell: 9440719907